# అయోమయం అప్పన్న

-కొండవలస శ్రీనివాసరావు

**మే**డే. పబ్లిక్ హాలిడే.

నావంటి కర్మచారికి ఇటువంటి సెలవుదినాల్లోనే కదా ఆటవిడుపు. ఎన్నాళ్ళ నుంచో తనింటికి ఆహ్వానిస్తున్న ఆంజనేయులిని కలవాలని బయలుదేరాను.

"ఎక్కడికండీ ఇంత పెందలాడే బయలుదేరారు" నా శ్రీమతి సుశీల ప్రశ్న.

"ఆంజనేయులిని కలవడానికి వెళుతున్నాను"

"అది అంత అవసరమా?"

"కాదు.. కానీ.. చాలా రోజులైంది ఆంజనేయులిని కలిసి. ఈరోజు అతన్ని కలిసి మాట్లాడాలని.."

"అంతకు మించి చేయవలసిన పనులు ఇంట్లో మరేమీ లేవా?"

"ఇప్పుడే కొద్దిసేపట్లోనే వచ్చేస్తా" అంటూ నచ్చచెప్పి బయలుదేరాను.

"తొందరగా వచ్చేయండి. పిల్లలు, నేను ఎదురు చూస్తుంటాం" అంది సుశీల.

అడ్రసు ప్రకారం ఆంజనేయులు ఇంటికి వెళ్లాను. ఇంట్లో ఎవరూ కనబడలేదు. కానీ తలుపులన్నీ బార్లా తెరిచి ఉన్నాయి. ఇంటిని ఇలా బాహాటంగా వదిలేసి ఎక్కడికి వెళ్లుంటారు? ఇంటి నిండా సామానులు వదిలేసి ఎవరూ లేకపోవడంతో వారి నిర్లక్ష్యానికి కించిత్ కోపం వచ్చింది. అయినా తమాయించుకుని "ఎవరండీ లోపల...?" బిగ్గరగా అరిచాను.

అప్పుడే లోపలి గది నుంచి బయటకు వచ్చాడు ఆంజనేయులు.

నన్ను చూసి ఆనందాశ్చర్యాతో, "అరే.. శ్రీనివాసు.. రా.. రా.. ఎంతసేపయింది వచ్చి?... ఇలా కూర్చో" అంటూ ఆహ్వానించాడు ఆంజనేయులు.

'అమ్మయ్య.. గురుడు ఉన్నాడు' అనుకుంటూ టేబులు పక్కనున్న కుర్చీలో కూలబడ్డాను.

అప్పుడే టేబుల్‌పై ఉన్న ఓ జంట భార్యాభర్తలది కాబోలు ఫొటో చూశాను.

"ఎవరి ఫొటోరా అది...?!" అని అడిగాడు.

"అరే.. వాణ్ణి గుర్తించలేదా? 'అయోమయం అప్పన్న' అనేవాళ్లం. మనతోనే చదివాడు" చెప్పాడు ఆంజనేయులు.

"నాకు గుర్తుకు రాలేదురా..." అన్నాను.

"అరే.. వాడేరా.. ఎప్పుడూ నిక్కర్లు వేసుకుని లూజు షర్టు, చెరిగిన క్రాపుతో ఏదో ఒకటి తినడానికి తెచ్చుకునేవాడు. ఎవరైనా అడుగుతారని ఎంగిలి చేసి మరీ జేబులో దాచుకు తినేవాడు.

"ఒకసారి నాకు కొద్దిగా పెట్టవూ..." అని అడిగాను.

"ఎంగిలి చేశాను.. ఇవ్వకూడదు.. పాపం..." అంటూ అయోమయంగా ముఖంపెట్టేడు. వాడేరా 'అయోమయం అప్పన్న' అని చెప్పాడు ఆంజనేయులు.

"ఓ.. ఇప్పుడు గుర్తుకొచ్చాడు. వాడి పేరు అప్పన్న

## చరమ వేదాంతం

**చి**వికిపోయిన శిశిరం జార్చిన
చివర చుక్కలా రాలడానికి
నిరీక్షిస్తున్న జీవితం-
అనుభవాల జల్లెడలోంచి
జారిన నిస్పృహ ముల్లుని
ఇనుప పాదాల కింద
నలిపేసయినా
తిరుగుబాటు చేసైనా
బతకాలన్న అగ్నికీలలాటి
సంకల్పం-
జీవితం జీవించడానికే అయితే
క్షణికమైన జీవితం
కాకూడదు ఎవరికీ భారం
అంతమ గానామృతాన్ని గ్రోలుతూ
సంపూర్ణ జీవన రసయోగంలో తేలుతూ
అందరూ వదిలేసినా
ఎనభై వసంతాల నుంచి
క్షణమైనా వదలని
శ్వాస బంధాల్ని లెక్కించు
కోవడం ఓ తాత్త్వికం
చరమ జీవిత వేదాంతం

-జి. నరసింహమూర్తి

# చెత్తకుండీ నవ్వింది!

ఏ కాముకుని ప్రతిరూపమో!
ఏ సరదా జ్ఞాపక చిహ్నామో!!
కేర్.. కేర్... అంటూ కళ్ళు తెరిచింది
చెత్తకుండీలో చుక్కలా మెరిసింది
జీవమున్న అభం, శుభం తెలియని శిశువు
ప్రతిఘటించలేని పసిపాపవు!? నిసువు
భౌభౌమంటున్న ఊరకుక్కల అరుపుల ముందు
నీ కేర్.. కేర్... కేరింతలు ఏపాటివి??
ఆకలితో ఏడ్చి నీవు ఏం సాధించగలవు?!!
నీకు కావలసినది మాతృమూర్తి స్తన ముగ్రిపాలు...
కానీ!... అవి దొరకవు కదా!!!
నీ కన్నీటి రోదనలకు కారకులెవ్వరు?
కటిక చీకటిలో... ఆకలితో తిరుగుతుంటే
అత్యాచారానికి గురైన నీ తల్లిదా?!
ఎవరిది తప్పు?... ఆలోచించండి!! అంటూ
చెత్తకుండీ... నిన్ను చూసి నవ్వింది!

# వింతజీవి

ధనదాహం పెరిగి ఆశల పల్లకిలో
ఊరేగుతున్నాడు నేటి మనిషి!
మంచీ, మానవత్వాలను మంటకలిపి,
అహింసకు, హింస పట్టినట్లు
నేటి వ్యవస్థకు చెదలా పట్టుకున్నాడు!!
క్షణక్షణం భయానకాన్ని సృష్టిస్తూ
నాటుబాంబుల స్థానే మానవ బాంబుల్ని
ఉప(ప్ర)యోగిస్తూ విస్ఫోటనలు కల్గిస్తూ
మృగ సంస్కృతికి వారసుడై
ఫ్యాషన్, గుట్కా, మద్య వ్యసనాలతో
న్యాయదేవత కళ్ళకు గంతలు తొడిగి
జీవంలేని మట్టిబొమ్మగా మారుస్తూ
నీతిలేని నిరంకుశ ప్రజాస్వామ్యం వైపు
పరుగుతీస్తూ వన్యజీవుల కంటే హీనంగా
వింత జీవిగా మారి వింత లోకాన్ని
రుచిచూపిస్తున్నాడు!!

-ఈవేమన

పట్నాయక్ కదూ... వాడు ఏ పని చేసినా, చెప్పినా అయోమయంగా ముఖం పెట్టేవాడు. ఓసారి మన శేషగిరి మాష్టారు సైన్స్ పాఠం చెపుతూ 'మనం ఊపిరి దేనితో పీలుస్తాం...' అని అప్పన్న పట్నాయక్‌ని అడిగితే, 'కోపరేటివ్ సొసైటీలతో...' అంటూ అయోమయంగా ముఖం పెట్టాడు. అప్పుడే మాష్టారికి కోపం వచ్చి 'ఏమిట్రా వెధవా..? ఊపిరితిత్తులు.. అని చెప్పలేవా? కోపరేటివ్ సొసైటీలు అంటున్నావ్.. అయోమయంగా ముఖం నీవూనూ... అయోమయం వెధవా' అని కోప్పడ్డారు. 'వాడు మీకే కాదండీ.. ఎవరేమి అడిగినా ఇలాగే అయోమయంగానే ముఖం పెడతాడు' అని మాష్టారితో నీవు చెబితే, అయితే వీడు నిజంగానే అయోమయమే అన్నమాట. వీడికి వీడి తల్లిదండ్రులు అప్పన్న పట్నాయక్ అని పేరు పెట్టేరే గానీ ఆ పట్నాయక్ తెలివితేటలు లోపించి అయోమయంగా వీడి ఫేస్.. వీడున్నూ.. వీడికి 'అయోమయం అప్పన్న' అనే పేరే బావుంది' అన్నారు. అదీ.. అప్పటినుంచే వాడికి అయోమయం అప్పన్న అనే పిల్చేవాళ్లం."

"అవున్రా, బాగానే గుర్తుపెట్టుకున్నావు" అన్నాడు ఆంజనేయులు.

"ఫొటోలో వాడి ప్రక్కనున్న ఆ అమ్మాయి వాడి భార్యనా" అడిగాను.

"అవున్నా, వాడు – వాడి భార్యా తీయించుకున్న ఫొటోయే అది."

"అయితే వారి ఫొటోకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ నీ టేబుల్‌పై పెట్టుకున్నావు. ఏమిటి కారణం?" అడిగాను.

"వాడి మీద కసి.. వాడి ఫొటో నా టేబుల్‌పై ఎదురుగా కనిపిస్తుంటే దినదినం వాడిపైనా కసి పెరుగుతూ ఉంటుందని..."

"అరే.. వాడిమీద కసి ఏమిట్రా? అసలు వాడు నీకు చేసిన ద్రోహమేమిటి?"

"ఏడిశాడు. వాడు నాకు ద్రోహం చేయడమేమిటి? నిజం చెప్పాలంటే వాడికే నేను తీరని ద్రోహం చేశాను" కసిగా చెప్పాను.

"నీ మాటలు ఏవీ నాకు అర్థం కావడంలేదు. కానీ ఇలా డొంకతిరుగుడు మాటలు మాని తిన్నగా విషయమేమిటో చెప్పు" ఆదుర్దాగా అడిగాను.

"మనం టెన్త్ పూర్తిచేశాక వాడి గురించి నీవు ఎరుగవు. తరువాత వాడు కాలేజీలో కూడా నాతో నాలుగేళ్లు తగలడ్డాడు. కాలేజీలో మా సబ్జెక్టులు వేరు

కావడంతో వాడు, నేను వేరే సెక్షన్స్‌లో ఉండేవాళ్లం. అయినా వాడు ఎటువంటి ప్రాబ్లమ్ ఎదురైనా నా దగ్గరకే వచ్చి మొరపెట్టేవాడు. దానికి తగినట్లే సర్దిచెప్పి పంపేవాడిని. అలా కాలేజీ తరువాత జీవితంలో కూడా కొలీగ్స్ అయ్యాం. ఇద్దరం ఒకే ఊర్లో ఉద్యోగాలు వెలగబెట్టడం వలన వాడి బాధ నాకు తప్పలేదు. అయినా వాడి గురించి మొదటి నుంచి తెలిసినవాడిని కదా, వాడి వెల్ఫేర్ గురించి చూసేవాడిని. ఇలా కొంత కాలం గడిచింది.

అసలు విషయం ఇక్కడే మొదలైంది. వాడికి వయసుతో పాటు మనసు పెరిగింది. వయసుకు తగినట్టు మనసులో కూడా ఆడవాళ్ల గురించి తలచడం మొదలెట్టాడు. సీడీలు, సినిమాలు, సమాజం వాడిని వయసుకు తగినట్లుగానే ఆడవాళ్లంటే పడిచచ్చేవాడిగా చేశాయి.

"మంచి అమ్మాయిని చూసి పెళ్లిచేసుకోక ఏమిటీ రోగం. అంత ఇదిగా ఉంటే అంగట్లో చౌకబారు అమ్మాయిలు దొరుకుతారు, వెళ్లు" అని చిరాకు పడ్డాను.

"నాకు అంగడి అమ్మాయిలు కాదు కావలసింది. నాకు పెళ్లామే కావాలి... పెళ్లామైతే ఎంచక్కా ఆవిడతో ఇష్టమొచ్చినట్టు మన కోరికలు తీర్చుకోవచ్చు. అందుకే నీవే చూడు గురూ మంచి అమ్మాయిని, పెళ్లి చేసుకుంటాను" అన్నాడు.

అమ్మో.. వాడి అసాధ్యం కూల. "పెళ్లామైతే తన కోరికలు ఇష్టమొచ్చినట్టు తీర్చుకోవచ్చు" అంటే పెళ్లాన్ని వాడు సరిగా బ్రతకనివ్వడు. ఇటువంటి వాడికి అసలు పెళ్లామే ఉండకూడదు. దురదృష్టవశాత్తు వాడిని పెళ్లాడిన అమ్మాయికి వీడివల్ల అగచాట్లు తప్పవు. అందుకే వాడితో 'అలాగే చూద్దాంలే..' అని అప్పగికి సర్ది చెప్పేశాను.

"చూద్దాం కాదు.. చేయాలి" అంటూ దీర్ఘం తీశాడు.

"ఏం... మీ అమ్మా నాన్నలు నీ పెళ్లి చేయరా? వారితో చెప్పు నాకు పెళ్లి చేయమని. వారితో నీ పెళ్లి గురించి అడగడానికి సిగ్గయితే నేనే చెబుతాను" అన్నాను.

"వద్దు.. వద్దు... మా అమ్మా నాన్నలు నా పెళ్లితో వ్యాపారం చేయాలనుకుంటున్నారు.

"వ్యాపారమా?" ఆశ్చర్యపోతూ అడిగాను.

"అవును గురూ. అసలు నా పెళ్లి విషయంలో వారికి లోకంలో లేని గొంతెమ్మ కోరికలు ఉన్నాయి.

## అందుకే నాకు ఈ నిషా...

అరవిరిసిన తొలి యవ్వనపు పొంగులలో
లోకపు లోతులు తెలియని మిసిమి వయస్సులో
ప్రేమ మందారాలను మనసారా ఆహ్వానించి
ప్రణయం, పరిణయంగా మారి
తనకాంతుడికి, సర్వస్వం వడ్డించి
గర్భఫలాన్ని చూసి మురిసే తరుణంలో
ఆ గండు తుమ్మెద మకరందాన్ని కోరి
మరో పూబాలకోసం బాధ్యత వీడి
పారిపోయిన పాంథుణి తలచి
తలచి, వగచి, వగచిన ఆ పడతి
రుధిర కన్నీటిని త్రాగును... అందుకే నాకు ఈ నిషా!
ఎండిన మోడు పుష్పించదేమో కానీ
ఆకలి బాధతో శుష్కించిన శరీరాన్ని
విపణి వీధిలో అమ్మి ఆకలి తీర్చుకున్నది ఓ అభాగిని
చిక్కిశల్యమై ఎముకలగూడులా వున్నా, సంతునికన్నది
అందని చనుబాలకోసం ఎగబ్రాకుతున్న
పసివాడి ఏడుపు ఆపలేక నీ తండ్రి ఎవరు కన్నా
అని గుండెలవిసేలా... ఏడుస్తున్న నిరాశ జీవి
వేడి కన్నీటిని త్రాగాను... అందుకే నాకు ఈ నిషా!
క్షణికోద్రేకానికి లోనై, కాలుజారి, కన్నబిడ్డను
కుళ్ళిన కసాయి లోకానికి భీతిచెంది
ఏ కుప్ప తొట్టిలోనో, సైదు కాలువలోనో
పారవేసిన తల్లిని, జాలిగా చూస్తూ
నే చేసిన నేరమేమిటమ్మా అని మూగగా అడిగే
నోరులేని పసిపాపలోని తీయని
కన్నీటిని త్రాగాను... అందుకే... నాకు ఈ నిషా!
ఆస్తిపాస్తులు ఇవ్వకపోయినా
పంచభక్ష్య పరమాన్నాలు పెట్టకపోయినా
తలవంచుకు తాళికట్టించుకున్న నేరానికి
నాలుగు ఆంగ్ల అక్షరాల మహమ్మారి వ్యాధిని
'బహుమతి'గా యిచ్చిన ఆ పతిని
తలంచి పరితపించే పాతివ్రత్యమే ప్రాణంగా బ్రతికిన
ఆ ఇల్లాలి వేడి కన్నీటిని త్రాగాను
అందుకే... నాకు... ఈ నిషా...!
నవ నాగరిక, వెర్రితనపు మోజులో
వెబ్‌లు, పబ్‌లు, డిస్కోథెక్‌లు, బ్యూటీపార్లర్‌లు
విచిత్ర వేషధారణలు, సినీ వ్యామోహాలకు
బానిసై ప్రాణప్రదంగా ప్రేమించిన భర్తను
వదిలి వెళ్ళిన భార్యను మరువలేక
మద్యాన్ని ప్రాణంగా మార్చుకుని
కుళ్ళి, కుళ్ళి ఏడ్చే ఆ దౌర్భాగ్యుడి కన్నీటిని
త్రాగాను... అందుకే... నాకు ఈ నిషా...!

–చిత్తజల్లు ప్రసాద్

అవన్నీ తీర్చి నాకు అమ్మాయినిచ్చే మహాత్ముడు లేడు. కనుక నా పెళ్లి గురించి నీవే శ్రద్ధ తీసుకోవాలి" అని చెప్పాడు.

"అబ్బా.. వీడి స్వగతం ఇంత ఘోరమా..." అనుకుంటూ- సరేలే, నేనే చూస్తాను- నీకు తగిన అమ్మాయిని" అని చెప్పి ఓదార్చాను.

## ఎన్నో వింతో?

నన్ను నేను ప్రేమిస్తున్నాను
ఎందుకంటే,
నేనంటే నీవే కనుక.
నన్ను నేను మురిపెంగా చూసుకుంటాను.
కారణం,
నా వెంటే నీ వుంటావు గనుక.
ఒక్క నీవుంటే,
లోకంతో నాకింకేం పని?
ఒక్క నీవుంటే,
లోకంతో నాకింకేం పని?
బ్రతుకైనా మరణమైనా సుఖమైనా కష్టమైనా
బాధ సంతోషం మరేదైనా నీతోనే!
నీ ఆలోచనం ఓ అద్భుతం!
నీ ఆగమనం ఓ ఆనందం!!
నా దరికొచ్చి నీ వున్నప్పుడు
అసలు నేనెక్కడున్నానో- ఉన్నానో లేదో
కూడా నాకు తెలియదు.
అదో చిత్ర విచిత్రానుభూతి
ఆ సమయాన, కాలగమనం అలాగే నిలు
చుండిపోతే ఎంత బాగో అనిపిస్తుంది.
ఆ బాటలేని బాటలో తీసికెళుతున్నా-
విశాలాకాశం ఆలోచన గొడుగు క్రింద
నడిపిస్తున్నా- నీ పక్కన నన్ను-
తెలియని తీరాల దారుల్లో ముచ్చట్లు
చెప్తూ- ముచ్చటగా తగులుతూ
నవ్వుల వెన్నెల జల్లు కురిపిస్తూ సాగుతున్నా
అర్థం కాని నీ మాయలో
అడుగులు వేయడమే
నాకు తెలిసేది...
నీవు నేనుగా- నేను నీవుగా
మారిపోవడం ఎన్నో వింతో?

-ఉలయన్

దైవవశాత్తు అంతలోనే అయోమయం తల్లి దండ్రులు ఓ మంచి అమ్మాయిని చూసి వాడికి పెళ్లి చేశారు.

ఇంతగా నాతో ఇంటిమసీ ఉన్న అయోమయం వాడి పెళ్లికి నాకు పిలువలేదు సరికదా, వాడింటికి పిలిచి తన భార్యనైనా ఇప్పటివరకు చూపించలేదు. అసలు వాడు పెళ్లి చేసుకున్న నాటినుంచి నాతో కలవడం మానేశాడు. దూరంగా మసలడం మొద లెట్టాడు. అందుకు కారణం ఏమైనప్పటికీ వాడి గుణం నాకు తెలియడంచేత, వాడి బుద్ధే అంత అనుకున్నాను. కానీ తరువాత తెలిసింది వాడొక పరమ మూర్ఖుడని.

పెళ్లి అయిన తరువాత మొదటి రాత్రిలోనే భార్యతో మొదలెట్టాడు వాడి ప్రయోగాలు. రాత్రులు పడగ్గదిలో వాడి ఇంటరాగేషన్ తట్టుకోలేకపోయేది వాడి భార్య.

"నీకు సినిమాలు అంటే ఇష్టమేనా?"

"ఇష్టమే.." అని చెప్పింది వాడి భార్య.

"ఎటువంటి సినిమాలు...?"

"మంచి ప్రేమ సినామాలంటే ఇష్టపడతానండీ" అని అమాయకంగా చెప్పింది వాడి భార్య.

"అచ్ఛా... ప్రేమ సినిమాలు ఇష్టపడతావా?" వాడికి కావలసింది అదే.

"అయితే నీవు ఎవరినైనా ప్రేమించావా?" అని అడిగాడు.

"ఇప్పటివరకు ప్రేమించలేదండీ. కానీ ఇప్పుడే ఒకర్ని ప్రేమించాలనుకుంటున్నాను."

గుండె గుభేల్‌మంది అయోమయానికి. వెంటనే "ఎవరది? ఎవరా అదృష్టవంతుడు" అని అడిగాడు.

"ఇంకెవరు... మీరేనండీ"

"ఛా.. జోక్.. జోక్‌లు కూడా వేస్తావే..."

"ఉన్నదే చెపుతాను. లేనిది చెప్పే అలవాటు లేదండీ"

"సరే.. నీకు ఇష్టమైన రాజకీయ నాయకుడు ఎవరు?"

"ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ... అయినా పడగ్గదిలో ఈ పరీక్షలేమిటండీ" అని అడిగింది.

మన జీవిత పరీక్ష పాసవడానికి ఈ పరీక్షలు తప్పవులే. సరే... "రాహుల్ గాంధీ అంటే అంత నచ్చాడా?"

"నచ్చడమేమిటండీ... ఆయన ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో వేటి. భావి భారత మహానాయకుడండీ" నిర్మొహమాటంగా చెప్పింది.

"అందుకేనేమిటి అతడంటే అంత ఇష్టం"

"ఏమిటోనండీ, మీరు అడిగే ప్రశ్నలు ద్వంద్వార్థాలు ఉంటాయి. నాకేదీ అర్థమైచావదు" అని విసుక్కుంది.

"నీకు అర్థంకాకపోతేనేమిలే... నాకు అర్థం అవుతుంది కదా." సరే.. "మరి, ఏ సినిమా స్టార్లంటే ఇష్టపడతావు?" కుతూహలంగా అడిగాడు అయోమయం.

భర్త నాడి కొంత తెలిసింది కాబట్టి "అసలు సినిమా స్టార్లంటే నాకెందుకో ఇష్టం ఉండదండీ" చెప్పింది.

"ఏమిటీ... సినిమా స్టార్లంటే ఇష్టం ఉండదా? ఇదేదో ఎనిమిదో వింతలా ఉంది. లోకమంతా సినిమా స్టార్లంటే తెగ పిచ్చిలో పడి గిలగిలా తన్నుకుంటుంటే నీవేంటి అసలు సినిమా స్టార్లంటేనే ఇష్టంలేదంటున్నావు? మొహమాటపడొద్దు. చెప్పు నీకు ఇష్టమైన సినిమా స్టార్లెవరో.."

"....."

"పోనీ నేనే ముందు చెపుతాను నాకు ఇష్టమైన సినిమా వాళ్ల గురించి. మొన్నటి అందాల తార సావిత్రి, నిన్నటి అపరంజి బొమ్మ సౌందర్య. మరి నేటి డ్రీమ్ గర్ల్స్... ప్రత్యేకంగా నా డ్రీమ్ గర్ల్ ఇలియానా, ఛార్మి. వాళ్లంటే పడి చస్తాను. రోజూ రాత్రులు వారి కలలతోనే నిద్రిస్తాను. మరి నీవు ఇష్టపడే సినీ స్టార్ల గురించి ఇప్పుడైనా చెబుతావా? చెప్పు.. చెప్పు..." అంటూ తొందరపెట్టాడు అయోమయం.

"ఎవరో ఒకరి పేరు చెప్పందే వదిలేట్టు లేదు. అబ్బా ఏమిటండీ ఈ బలవంతం.. ఆc.. అదిగో పొడుగ్గా, అందంగా ఉంటాడే.. మహేశ్‌బాబు, డ్రీమ్ బోయ్ తరుణ్ అంటే ఇష్టపడతానండి. వాళ్లు అందగాళ్లే కాదు, మంచి నటులు కూడా" అని చెప్పింది.

"ఏమిటేమిటీ.. హేండ్సమ్ మహేశ్, డ్రీమ్‌బోయ్ తరుణ్ నా కొంపలు ముంచుతున్నారు గదా. వాళ్లంటే అసలు నీకు అంత ప్రేమా... వాళ్లు నీ కల్లోకొస్తున్నారా? వాళ్ళ గురించి అంత పిచ్చి ఉన్నప్పుడు నన్నెందుకు పెళ్లిచేసుకున్నావు" అయోమయంగా అడిగాడు అప్పన్న.

"ఇదంతా నీకు ఎలా తెలుసు?" అడిగాను ఆంజనేయులిని.

"వాడి భార్యే చెప్పింది"

"ఆమె ముందునుంచీ నీకు తెలుసా?"

"అసలు తెలీదు"

"మరి ఈ విషయమంతా నీకెలా చెప్పింది"

"నేనే అయోమయం అప్పన్న ఇంటికి ఒకరోజు పనికట్టుకుని వెళ్లాను. ముఖ్యంగా అప్పన్న భార్యను చూడాలని. నేను వెళ్లేటప్పటికి అయోమయం ఇంట్లో లేడు. ఆమెను నన్ను నేను పరిచయం చేసుకున్నాను."

"ఆహాc.. మీరూ మీ స్నేహితుడి లాంటివారేనా? అసలెందుకు వచ్చారు ఇక్కడికి? వెళ్లిపోండి అతనొస్తే నా పరువూ, మీ పరువూ పోతాయని" అని ప్రాధేయ పడింది.

"చూడండి, నేను మీవారి లాంటి వాడిని కాదు. అసలేం జరిగిందో నాకు వివరంగా చెప్పండి. కావలసి వస్తే అతడిని మార్చడానికి ప్రయత్నిస్తాను" అని

## పత్రికలు-పుస్తకాలు

ఎవరు చెప్పినా వినకు!
పేపరు మాత్రం కొనకు!!
ప్రక్కవాడింట్లో ఉందిగా మనకు!!!
పుస్తకాలు కొని
చదివేవాళ్ళకన్నా
తీసు'కొని' చదివే
వాళ్ళే మిన్న!!

❖ ❖ ❖

నా కొత్త పుస్తకాలు ఎవ్వరికీ ఇవ్వను!
మీకు అవిప్పుడు దొరుకుతాయి కనుక!!
నా పాత పుస్తకాలూ ఎవ్వరికీ ఇవ్వను!
అవిప్పుడు మళ్ళీ నాకు దొరకవు కనుక!!

❖ ❖ ❖

కొందరు ప్రేమిస్తారు మొక్కలను!
మరికొందరికి పెంచటం ఇష్టం కుక్కలను!
నేను మాత్రం అమితంగా ప్రేమిస్తా బుక్కులను!!
కదలకుండా చూసే టెలివిజన్
కన్నా, మంచి పుస్తకం నీకిస్తుంది 'తెలివి'జన్!!

❖ ❖ ❖

మంచి పుస్తకం కొన్నప్పుడు
నలుగురికీ చూపించు!
ఆ నలుగురి చేతా కొనిపించు!
పుస్తకాన్ని కలకాలం బ్రతికించు!!

-యమ్వీ అప్పారావు

## హైట్స్

పేరుకే సర్జనైన
డాక్టరు–
భయం మత్తు పెట్టి
రోగిని దోచే
గొప్ప ఏక్టరు!

ప్రకృతి కూడా
బడా కబ్జాదారే–
సముద్రాన్నుసిగొల్పి
నగరాల్ని మ్రింగుతోంది!

ఎన్నికకు ముందు
ముకుళిత హస్తాలతో
గుమ్మంలో నేత
తదుపరి వాడి గుమ్మం నుంచి
తరుమబడతాం / ఆల్సేషియన్ కుక్కచేత!

ఆదియుగ మహిళ
అజ్ఞాన వస్త్రహీన!
కాసుల వేటలో
ఆధునిక యువతి
నగ్నత కప్పుకున్న
లజ్జావిహీన!!

సెన్సెక్స్ పరుగు
రేసు గుర్రంలా!
సెన్సెక్స్ పతనం
మూర్ఛ రోగిలా!

ఆది మానవుడూ
అక్రమ విక్రమార్కుడే
లేకుంటే పక్షి
తరుశాఖను దాగనేల!?

ఆనాడు విదేశీయులపై
స్వాతంత్ర్య సమరం–
ఈనాడు వారి రాక
మనకో మహాద్వారం!

పెళ్ళిలో హోమం చుట్టూ
వధువు–
అత్తింట్లో మంటల మధ్య
కట్నం హేతువు!!

–బి. సూర్యనారాయణమూర్తి

చెప్పాను.

"మీలాంటివారు ఎంతమంది ప్రయత్నించినా అసలు అతను మారడు. ప్లీజ్ ముందు మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి" అంది.

"భయపడకండి. జరిగిందేదో చెప్పండి" అని బుజ్జగించడంతో ఆమె తన కష్టాలను చూచాయగా చెప్పింది. తరువాత పూర్తిగా చెప్పింది."

"తరువాత అంటే...?"

"ఆమె నాతో వచ్చేశాక"

"నీతో వచ్చేసిందా?"

అవును, నాతోనే వచ్చేసింది. నా భార్యగా. ఆమె మాటల సందర్భంగా తన పుట్టింటి వివరాలు చెప్పింది. తీరా చూస్తే మాకు బంధువులే. ఇక వెనుకా, ముందూ ఆలోచించకుండా ఆమె ఎంతో నచ్చచెప్పి, వాడికి తగిన బుద్ధి రావాలంటే నీవు నాతో వచ్చెయి. నిన్ను పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాను" అని చెప్పాను.

"ఆవిడ ఎంతగా విసిగిపోయిందో తెలియదు కానీ, నా మాటలకు కరిగిపోయి నాతో వచ్చేసింది" అని చెప్పాడు ఆంజనేయులు.

ఇంతలో ఆవిడ తలుపు చాటునుంచి ముందుకు వచ్చి "అవును అన్నయ్యగారు. ప్రపంచంలో అయోమయం అంతటి శాడిస్టు మరొకరు ఉండరు. ఏ ఆడదీ అతనితో కలిసి బ్రతకలేదు. అందుకే నేను ఈయనతో వచ్చేశా. దీనిపై జరిగే పరిణామాలను చక్కదిద్దగలరనే నమ్మకం కుదరబట్టే ఈ నిర్ణయం తీసుకున్నాను. ఇలాంటి బాధలు మరే ఆడమనిషికీ రాకూడదని ఆ దేవుడుని ప్రార్థిస్తున్నాను" అంది.

"జరిగిందేదో జరిగిపోయింది. నిర్ణయం తీసేసుకున్నారు కాబట్టి పర్యవసానాలను కలిసే ఎదుర్కోండి. ఒరే ఆంజనేయులూ ఆమెకు ఏ లోటూ రాకుండా చూసుకో. కానీ టేబుల్ మీద ఉన్న ఆ ఫొటో తీసేస్తే బాగుంటుందిరా" అని చెప్పాను.

"వాడి మీద కసితో ఇన్నాళ్లు ఆ ఫొటో ఉంచాను. ఎల్లకాలం ఎందుకు ఉంచుతానులే" అంటూ దాన్ని ఫ్రేమ్‌లోంచి తీసి చించిపడేశాడు ఆంజనేయులు.

'ప్రతిదానికీ హద్దులుంటాయి. హద్దుమీరి ప్రవర్తిస్తే పర్యవసానాలు ఇలాగే ఉంటాయేమో. అనుమానం ముందు పుట్టి అప్పన్న తరువాత పుట్టాడేమో! స్త్రీ గడప దాటనంతవరకే ఏ మగాడికైనా గౌరవం. తెగేదాకా లాగితే 'అయోమయం అప్పన్న'లం కావలసిందేనేమో!' అని మనసులో అనుకుంటూ ఇంటిదారి పట్టా. ■